Regd No. N. 44
M. 3813

To Let

# గోలకొండ పత్రిక

ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

103445

సంపుటము ౧౭ ● హైదరాబాదు దక్కను ● స్వభాను మాఘ శు. ౬ [౨౨-౨-౧౯౪౩] సోమవారము ● సంచిక 23



# సంస్థానాలలో పార్లమెంటు పద్ధతి ప్రవేశపెట్టండి

## భారతదేశ విజ్ఞానము అంతయు ఒక్కటే

### విద్యార్థి మాతృభాషలో బోధవల్లనే ఉత్తమ ఫలితాలుండును.

ఉస్మానియా విద్యాపీఠ స్నాతకులకు
శ్రీమాన్ సి. రాజగోపాలాచారిగారి ఉపన్యాసము

ఉస్మానియా విద్యాపీఠముయొక్క స్నాతకోత్సవము [illegible] మధ్యాహ్నము [illegible] జరిగెను. [illegible]

[illegible]

చున్నది. హిందువులనుండియే గాక ముసల్మానులనుండియు పదములువచ్చి పడుటవల్ల చిక్కు ఏర్పడుటలేదు, అది వివాదకారణముకా రాదు; [illegible] ఉండరాదు. సైన్సులోను, సాహిత్యవిద్యలలోను డిగ్రీలపొందుటకు అవసరమగు విద్యను హిందీలో బోధించుటకు విద్యాపీఠమే ఇండియాలో లేదు. హైదరాబాదు ధైర్యముతో ఉర్దూలో ఉద్యమము చేసి విజయమును పొందుటచే భారతదేశజనమునకు ఆదర్శప్రాయమైన [illegible] ఈ సాధించిన దానిని [illegible] అని భావించరాదు."

తర్వాత రాజగోపాలాచారిగారు సెకండరీ విద్యను ఏ భాషలో నేర్పవలెనను ప్రశ్ననుగురించి చెప్పిరి. [illegible]

[illegible]

భాషకును ఒక్కొక్క మంచి విద్యాపీఠము ఉండవలెను అట్లున్నచో భారతదేశమందున్న వైపుల నుండియు విద్యార్థులు తమ మాతృభాషనుబట్టి తమకు తగిన చోటికి పోయి పెద్దపెద్ద సైన్సులను కళలను నేర్చుకొనవచ్చును. భారతదేశ విద్యాపీఠములు తమ తమకు సంబంధించిన భారతీయ భాషలను సాహిత్యములను వృద్ధిచేయుటకు ప్రయత్నించవలెను. [illegible]

### భారతీయ సంస్కృతి

భారతదేశమున సంస్కృతి యనునది ఒక్కటే నని ఆచార్యగారు చెప్పిరి. "నేను సంస్కృతిని గురించి చెప్పి మీరు భారతదేశ సంస్కృతి యొక్క [illegible]

[illegible]

అనియు. వారలు నవీనవిజ్ఞానమును భారతీయభాషలో నేర్పించు క్రొత్తపద్ధతినే తయారైనవారలనియు, [illegible] చెప్పిరి.

ఉపన్యాసమును ముగించుచుండగా రాజగోపాలాచారిగారు రాజకీయ సంస్కరణములను గురించి చెప్పిరి. [illegible]

### రాజ్యాంగ సంస్కరణాలు

"భారతీయ సంస్థానాల ప్రజలు ప్రజాస్వామిక వ్యవస్థకు [illegible]

[illegible]

గోలకొండ పత్రిక

స్వభాను సం॥ర మాఘ ౬ ౬. సోమవారము

# ఉస్మానియా విద్యాపీఠ స్నాతకోపన్యాసము

ఉస్మానియా విద్యాపీఠమువారు ఈ ఏడు స్నాతకోత్సవమునందు ఉపన్యసించుటకు శ్రీమాన్ సి. రాజగోపాలాచారిగారిని ఆహ్వానించినారు. ఆచారిగారు భారత దేశ స్వాతంత్ర్యముకొరకై పాటుపడుచున్న కాంగ్రెసు మహాసభ రెండుసారులు సాగించిన శాసనోల్లంఘనోద్యమముల యందు మహోత్సాహముతో పాల్గొనియుండిరి. తర్వాత క్రొత్త భారత రాజ్యాంగశాసనములోని రాష్ట్రీయ స్వాతంత్ర్య భాగమును అమలు జేసినప్పుడు కాంగ్రెసు మహాసభవారు రాష్ట్రములలో తమపక్ష మంత్రివర్గముల నేర్పాటుచేయుటకు నిర్ణయించగా ఆచారిగారు మదరాసు రాష్ట్ర మంత్రి వర్గమునందు ప్రధానమంత్రి అయిరి. అప్పుడు వారు పరిపాలన సామర్థ్యమునందు ఒకవంక ఇంగ్లీషు అధికారులకును, ఇంకొకవంక కాంగ్రెసు పెద్దలకును మెప్పుకలిగించుటలో కనబఱచిన చాతుర్యము అద్భుతమైనది. ప్రధాన మంత్రిగ పనిచేసిన కాలమందు రాజగోపాలాచారిగారియందు తత్పూర్వ శాసనోల్లంఘన కాలపు ఉద్రేకతత్వము అధికముగా మారినట్లు కనిపించును. ఎందుకనగా, యుద్ధ ప్రారంభమందు కాంగ్రెసు ఆజ్ఞచే కాంగ్రెసుమంత్రు లందరితోపాటు ఆచారిగారుకూడ రాజీనామా నిచ్చి ఆపిమ్మట జరిగిన చిన్న సత్యాగ్రహమందు పాల్గొని కృష్ణజన్మస్థానము నలంకరించినను, తర్వాతజరిగిన పెద్ద సత్యాగ్రహమందు వీరు చేరలేదు. ఈ పెద్ద సత్యాగ్రహమునకు ముందే వీరు ముస్లింలీగు సంతృప్తికై కాంగ్రెసు పాకిస్థాన్ విషయములో ముసల్మానులడుగుచున్నదానికి ఒప్పుకొనవలెనను అభిప్రాయము గలిగినవారై, కాంగ్రెసులో పదిమందియు దీనికి వ్యతిరేకులగనున్నను తనఅభిప్రాయమును వదలుకొనక వారలనుండి దూరముగా నుండి తమ అభిప్రాయానుసారము దేశసేవ చేయుటకే సిద్ధపడిరి. వారు కాంగ్రెసుకును ముస్లింలీగుకును సమాధానము కుదిర్చి దేశములో జాతీయ ప్రభుత్వము నేర్పరచుటకై జిన్నాగారితో అనేక పర్యాయములు కలిసి మాట్లాడినారు. దురదృష్టవశమున ఇంతవరకును ఎట్టిఫలితముగాని దానివల్ల కలుగలేదు. ఎప్పటికైనను తమ ఆశయము తీరకుండునా యని వారు కాలమునకై వేచియున్నారు.

ఈ స్మానియా స్నాతకులకు ఆచారిగారు చేసిన ఉపన్యాసమందు హైదరాబాదు సంస్థాన విద్యావ్యవస్థలను గురించిన చర్చలలో ఈ నూతన తత్వమే స్ఫురించుచున్నది. ఆసమస్యలలో మాతృభాషలో విద్యాబోధకు సంబంధించిన ప్రధానము విద్యార్థులకు వారల మాతృభాషలలో విద్యాబోధన చేయుటయే ఉత్తమోత్తమమైనమార్గమని వారి నిశ్చితాభిప్రాయము. భారత దేశమందలి ప్రతియొక పెద్ద భాషకునుఒకవిద్యాపీఠముండి ఆవిద్యాపీఠములలో ఆయా మాతృభాషలయందు ఉన్నతవిద్య నేర్పుట కేర్పాటులు చేయబడవలెనని కూడ ఆచారిగారి స్థిరమైన అభిప్రాయము. కాని హైదరాబాదు సంస్థానమందు సెకండరీవిద్యవరకైనను ప్రజల మాతృభాషలలో నేర్పించండిఅని అడిగేవారలకు రాజగోపాలాచారిగారు ఆ ప్రజలకు రుచించే సమాధానము నీయలేదు సెకండరీ విద్యవరకు మాతృభాషలో విద్య నేర్చుకొనినవారు విద్యాపీఠవిద్యకై పోయినప్పుడు ఉర్దులో జరుగు బోధనను సరిగా అనుసరించజాలక పోవుదురేయని ఆచారిగారు భయమును తెలిపిరి పేరొకచోటికి పోదమనినను, మరెక్కడను మాతృభాషలలో ఉన్నత విద్యను నేర్పించు విద్యాపీఠములు లేవు. బ్రిటిషిండియాలో విద్యాపీఠములయందుఇంగ్లీషు భాషలో బోధింతురు. దాని ననుసరించుట మరింతకష్టమని ఆచారిగారు చెప్పక తప్పదు. కాలేజిలవిద్యకు పోనివారికి ఎందుకయ్యా ఈ నిర్బంధము అనిఅడిగే వారికి సమాధానముగ ఆచారిగారు, ఎవరు కాలేజీలకు పోదురో, ఎవరుపోరో ముందుగా సెకండరీదశలోనేఎవరు నిర్ధారణ చేయగలరను ఆక్షేపణను నెత్తిచూపిరి. కాబట్టి హైదరాబాదు సంస్థానంలో ఇప్పుడు సెకండరీవిద్యకు మాతృభాషను పెట్టించుట ప్రజలకే అనుకూలముకాదని శ్రీమాన్ ఆచారిగారు ఓదార్చిరి.

బ్రిటిషిండియాలో కాలేజిలవిద్య ఇంగ్లీషులో నుండగా మదరాసురాష్ట్రమువారు సెకండరీవిద్యవరకు చదివి పరదేశభాషయగు ఇంగ్లీషులో అటుపై చదువుకు అర్హులగుటకు ఆక్షేపణ లేనప్పుడు, మాతృభాషలో సెకండరీవిద్య నేర్చుకొని స్వదేశభాషయగు ఉర్దులో పెద్దవిద్యలను నేర్చుకొనుటకు అర్హతను గురించి అంతకుముందే ఆక్షేపణ ఉండరాదు. కాని, ప్రభుత్వమువారికి ప్రజలకోరిక యెడపూర్ణఅనుగ్రహముకలుగవలెను. అప్పుడు కష్టములన్నియు సంతోషముతో భరించవలినవగును. లేనిచో మధ్యనవచ్చు రాజగోపాలాచారిగారివంటివారలకు ప్రజలకోరిక ననుసరించి తెలుగు, మరాఠీ, కన్నడము— ఇన్నిభాషలలో విద్యనేర్పించుటకు ఏర్పాట్లు ఏవిధముగా చేయవలెనా, కాలేజి విద్య ఉర్దులో ఉండగా, సెకండరీవిద్యను తదితర భాషలలో చెప్పించుటవల్ల విద్యార్థులకే కష్టముకదా— అని ఇత్యాదికములైన ఆక్షేపణలన్నియు బాధించుచునే ఉండగలవు. సంపూర్ణ మద్యపాననిషేధ విధానము సాధ్యమాయని అధికముగా అనుమానము ప్రబలియున్న రోజులలో ప్రధానమంత్రిగ రాజగోపాలాచారిగారు మదరాసు రాష్ట్రములో ఆ విధానమును కొన్నిజిల్లాలలో అమలుచేయించి సాధ్యమే అని నిరూపించిరి. వారివలె సానుభూతిలేని ఇప్పటి మదరాసు ప్రభుత్వమువారికి అవిధానము భరించరానిదనిపించలేదా? రష్యాలో అనేకములైన మాతృభాషలున్నను ఆమాతృభాషలన్నిటిలో విద్యను నేర్పించుచుండుటలేదా? కాబట్టి ముందుప్రభుత్వమువారి సంపూర్ణానుగ్రహము ప్రజల కోరికపై కలుగుటయే ముఖ్యాతిముఖ్యము.—

# మిత్రమండలి సేనలు రోముకు ౨౫ మైళ్లలోకి చేరినవి

## లెనిన్గ్రాడువద్ద రష్యనులు గెలిచినారు

### ఇటలీలో బ్రిటిషు విజయాలు

రోంనగరానికిని గస్టావ్ రక్షణ రేఖకిని వెనుకనుండు జర్మనులకును మధ్యనుండు మార్గములను బ్రిటిషుసేనలు విచ్ఛిన్నము చేసినవి. కెసినోరేవు వద్ద బ్రిటిషుమిత్రమండలిసేనలు ఇంకను ఆక్రమము లాడినవి. బ్రిటిషు మిత్రమండలిసేనలు మాంటి పెరాకోలిని పట్టుకొని రాపిడోనది కాసినోకు ఉత్తరమునవాటినవి రోంనగరానికి దక్షిణమునందు లిటోరియా మైదానములో మిత్రమండలి సేనలకు జర్మనుసేనలతో పెనుకలసంఘర్షణ జరిగినది. అనగా మిత్రమండలిసేనలు రోంనగరానికి ౨౫ మైళ్ళదూరంలోకి ప్రవేశనవని అర్థము. జర్మనుల ప్రయాణమార్గము ఒత్తిడివల్ల ఒక రేంగ నాలో మిత్రమండలిసేనలు కొద్దిగా వెనుకస్థానములకు చేరవలసివచ్చెను.

పెటూనోకుఉత్తరమున జర్మనుసేనలు వెనుకకు పోవలసివచ్చినది.

### పసిఫిక్ ప్రదేశము

ఈప్రదేశమందు న్యూగినీలో బ్రిటిషుమిత్రమండలిసేనలు రాములోయలో మెడాన్గుకుపోగా జంబపైపునను సాగినవి. యుంక్రెస్ అగస్టాఫిన్ణిపరిసరములలో పోరాటము జరిగినవి.

న్యూబ్రిటనులో మిత్రమండలి సేనలు బోర్గెన్ సీయమ్న్ గుడమునుండికూర్చుగాపోయి ఒకజపానీయుల కాపలా స్థానములు ఆక్రమించినవి. సాలమన్ దీవులలో అమెరికనుల సేనలు బాగెయిన్ విల్లేకుపోయినవి

పసిఫిక్ ప్రదేశమున దు జపానీయుల వశములోనుండు ప్రదేశములపై మిత్రమండలివిమానాల దాడులు యథాప్రకారము జరుగుచునేయున్నవి.

### బర్మా

బర్మాలోబుధిడాంగకు ఉత్తరమునను, మాయుపర్వతశ్రేణికిరూర్పుననున్న చిన్నకొండలను బ్రిటిషుసేనలు ఆక్రమించినవి. కాలాదాను లోయలోను హాకా— స్టమలోయలోను చిన్నపోరాటములుజరుగుచున్నవి. బర్మాలో మాయుముఖ్యరంగాలలో బ్రిటిషువారిసేనలు కొంతకొంత ముందుకు సాగిపోయినవి.

బర్మాలోను, సయాంలోను, ఇండోచైనాలోను జపాను సుంకవశమునున్న ప్రదేశములపైన బ్రిటిషువారియొక్కయు, అమెరికనులయొక్కయు విమానాలదాడులు జరుగుచున్నవి.

జర్మనీపైనను, జర్మనులాక్రమించియున్నయూరపుఖండదేశములపైనను బ్రిటిషు వారివిమానాలదాడులు యథాప్రకారము జరుగుచున్నవి.

### లెనిన్గ్రాడుకు జర్మనుల ముట్టడినుండి విడుదల

లెనిన్గ్రాడునగరము జర్మనుల ముట్టడినుండి రష్యనులసేనలచే విడిపించబడినది. ఇప్పుడు కొన్ని రష్యనులసేనలు నాన్గొరాడునుండి లూగాకైపు పోవుచున్నవి. తక్కిన రష్యనుల సేనలు క్రాస్నొగార్డిస్కు—దుర్గమును భేదించి అక్కడి జర్మను సేనలు తప్పించుకొనిపోకుండ రైలుబాటలను త్రెంచివేసినవి.

•  •

### ఇతరములు

అమెరికా సంయుక్త రాష్ట్రములవారు బ్రిటిషు వారితో ఆలోచించి స్పెయినుయొక్క చర్యలు బ్రిటిషుమిత్రమండలివారికి విరుద్ధముగానున్నవని తలచి, స్పెయినుకు పెట్రోలు సంబంధమైన వస్తువులనుపంపించుట మానివేసినారు

•  •

అర్జెంటైనా రాష్ట్రము జర్మనీ జపానులతో తమ మైత్రిని త్రెంచుకొన్నది. ఆరాజ్యాలలో తమరాయబారాలను ఉంచకూడదని నిశ్చయము చేసికొనినది.

...  ...

సంయుక్త జాతుల బాధానివారణ సమితి అను సంస్థవల్ల తమబాధానివారణకై సహాయముపొందదగినదేశములలో ఇండియా చేరుటకు వీలగునట్లు అమెరికా సంయుక్తరాష్ట్రపు కాంగ్రెసువారు నిర్ణయము చేసినారు

...  ...  ...

ఆస్ట్రేలియా న్యూజీలాండులకు క్రొత్త ఒడంబడిక కుదిరినది ఈరెండుదేశాల యుద్ధపు పనుల మధ్య ఈఒడంబడికచే సహకారమేర్పడుచున్నది. మరియు పసిఫిక్ప్రదేశమందు యుద్ధము జరుగుచున్నంతకాలము యూరపుఖండ విషయములో సంధిజరుగరాదని తీర్మానింపబడినది.

——

బట్టణనగరాని అక్క సంవత్సరములో కాలరావ్యాధిలో తమాపిల్లాములకుకూడ రైసెన్సులివ్వ అధికారమీయబడినది.

•  •

మొక్కజొన్నలను తెల్లజొన్నలకంటె పల్లెగనే ఒకరూపాయి తక్కువధరకు అమ్మవలెనని శేరుకు మూడే ధరకు ప్రైమరీవిధం ఐనవచ్చునని ఒకఆజ్ఞలో తెలుపబడినది.

——

# ఏ. మ. వ. నిజాం స్టేట్ రైల్వే

# నోటీసు

ఫతెనగర్ స్థలముయొక్క పారిశ్రామికవృద్ధిచే రాకపోకల అవసరమును పూర్తిచేయుటకుగాను, 1 ఫిబ్రవరి 1944 నుండి మరల తెలుపువరకు, ఆదివారము తప్ప మిగతరోజులలో శికిందరాబాదు మరియు ఫతెనగర్ (నిజాం) ల మధ్య పోవుటకు మరియువచ్చుటకు ఒక్కొకరైలు ఈ క్రిందికాలముల ప్రకారమునడచును.

| 101 షటల్ | | | 104 షటల్ | | |
|---|---|---|---|---|---|
| శికిందరాబాదు | పో. | 7-10 | ఫతెనగర్ | పో. | 16-20 |
| జేమ్సుస్ట్రీట్ | పో. | 7-18 | బేగంపేట | పో. | 16-28 |
| బేగంపేట | పో. | 7-28 | జేమ్సుస్ట్రీటు | పో. | 16-40 |
| ఫతెనగర్ | రా. | 7-40 | శికిందరాబాదు | రా. | 16-47 |

పై రైళ్ళలో ప్రస్తుతము మూడవతరగతి వసతులుమాత్రమేయుండును

| | శికిందరాబాదు | | జేమ్సుస్ట్రీట్ | | బేగంపేట | | |
|---|---|---|---|---|---|---|---|
| | బి ఙ | వాటి | బి. ఙ. | వాటి | బి. ఙ | వాటి | |
| శికిందరాబాదు | ... | ... | | | | | |
| జెమ్సుస్ట్రీటు | 0-1-6 | 0-1-10 | ... | ... | | | |
| బేగంపేట | 0-1 6 | 0-1-10 | 0-1 6 | 0 1-10 | ... | ... | ఫతెనగర్ |
| * ఫతెనగర (ని) | 0.1 9 | 0-2-2 | 0-1-6 | 0-1 10 | 0-1 0 | 0.1-2 | బి. ఙ. వాటి, |

* ఈస్టేషను లో చార్జీలు వాటిలో మాత్రమే తీసికొనబడును. ఈరైళ్ళలో సీజన్ టికెట్లు ఇవ్వబడవు మరియు సీజన్ టికెట్లు గలవారిని ఈరైళ్ళలో ప్రయాణము చేయనియరు.

చీఫ్ కమర్షియల్ మేనేజరు

# అఖిల భారత దేశ శాసనసభా సభ్యుల సమావేశము

## దేశంలోని రాజకీయ ప్రతిష్టంభనను తొలగించుటకై సూచన

మదరాసునగరమందు జనవరి ౨౪వ తేది అవరాహ్ణమందు మదరాసు మహాజనసభాభవనమందు శాసనసభాసభ్యులకలిసి ఇష్టాగోష్ఠి జరిపినతర్వాత భారతదేశమందలి రాజకీయపరిస్థితినిగురించి ఆలోచించి, ప్రతిష్టంభనను తొలగించుటకొఱకు ఉపాయములనాలోచించుటకుగాను భారతదేశపు కేంద్రశాసనసభలయొక్కయు, రాష్ట్రముల శాసనసభలయొక్కయు సభ్యులందరును ఒకచోట సభచేయవలెనని తీర్మానము చేసిరి.

మరియు రాష్ట్రముల శాసనసభల సభ్యులకు సెలవు సారి ఒకచోటకూడి రాష్ట్రములోని పరిస్థితులనుగురించి ఆలోచింపవలెనని మరొక తీర్మానముకూడ ఆసభవారు చేసిరి.

# లెనిన్ సాంవత్సరికోత్సవ సభకు అనుమతిలేదు

కాన్పూరులో పరేడు భూమియందు జనవరి ౨౧న తేదిన లెనిన్గారి సాంవత్సరికదినోత్సవ సందర్భమున సభ జరుపదలచగా ప్రభుత్వాధికారులు దానికి అనుమతి నీయక నిరాకరించిరి.

# విద్యార్థిసంఘమునకు శాసనబహిష్కారము

మదరాసు ప్రభుత్వమువారు "శేషన్ స్టూడెంట్సు అర్గనైజేషను"అను విద్యార్థి సంఘ శాసనబహిష్కృతమైనదని ప్రకటించినారు. జనవరిలోజరిగిన పోలీసుల అనంతరముయొక్క మదరాసు నగర కార్యాలయమును శోధించి కొన్ని పత్రములను పట్టుకొనిపోయినారు.

## త్యాగరాజోత్సవములు

(ఒక విలేఖరి)

సింగరేణికాలరీలలో ఈసంవత్సరము త్యాగరాజోత్సవములు పుష్యబహుళ ప్రభృతి ద్వాదశిపర్యంతము యథాపూర్వముగా మహావైభవముతో జరిగినవి. ఆహ్వానకర్తలు రా॥శ్రీ గొట్టుముక్కల సుబ్బారావుగారి ఆదరాభిమానములవల్లసంగీతాభివృద్ధ ప్రదేశముల నుండివచ్చెసిరి. ప్రథమ దినమున శ్రీ నిడమానూరు పద్మాకరువారి పాటకచ్చేరి జరిగినది. సౌభాగ్యవతి మంద్రస్థాయిలో బహుస్వరముల ప్రౌఢగతి మాత్రమే ఆయినముత్రగాత్రములపై ప్రదర్శించినది. సభికులు సంతసించిరి. ఆహ్వానసంఘమువారు శ్రీపిరాట్లశంకర శాస్త్రిగారిచే సౌభాగ్యవతికి పాత్రనుబహూకరింపించిరి. బ్ర॥శ్రీపిరాట్లశంకర శాస్త్రిగారు సభ్యుల కోరికపై రెండు రోజులు రెండవ దినము గానించిరి వారుత్యాగరాజ కృతులను బాడుచు భక్త్యావేశమునతమతోబాటు సభ్యులనుకూడ తన్మయులను గావించిరి. బ్ర॥శ్రీ॥ శ్రీకేశవసీతారామశాస్త్రి సోమరాజు సీతారామయ్య గొబ్బూరి గోపాల కృష్ణ శర్మగార్లు వారికవాద్యవనము గావించిరి. బ్ర॥శ్రీ అభినవసరస్వతి వక్త్రిజాడ్యపతుల సురసపాటి పట్టాభిరామశాస్త్రి శతావధాని, వారి రామలింగశాస్త్రి గార్లు అధ్యక్షతవహించిన సాహిత్యసభలలో బ్ర॥శ్రీ॥విలకన శ్రీరాములు గొట్టుముక్కల సుబ్బారావు, పిరాట్లశంకరశాస్త్రి, గొబ్బూరి గోపాలకృష్ణ శర్మ జానకి రామలింగయ్య శర్మ సౌ॥వరదా జానకీదేవి ఓంగిలి దుర్గాబాయమ్మగార్లు పద్యగద్య రచనలనుపఠించిరి.

# చందా దారులకు సూచన

మా కార్యాలయమునకు మీ కావలసిన ఉత్తరములు వ్రాసేవారు తమ చందా నంబరున్ను రసీదు లేక గూడా చెల్లించిన తేది తెలుపవలెను అట్టివాటికే జవాబు వ్రాయబడును మా జవాబు కోసంవారు జవాబు కారటు గాని స్టాంపులు గాని పంపినచో జవాబు వ్రాయబడును. మీ ఉత్తరము ప్రకారము నవరించబడును.

ఇట్లు

మేనేజరు గోలకొండపత్రిక

## జిల్లాలు

**టపాలాఖాన ఆవశ్యకమన్నది** — మెదక్ (ఒ.వి.) రామక్కపేట, ఇస్ఫందారు ౨౧ — "రామక్కపేట"యను గ్రామము ఖాజా కమాలొద్దీన్ ఖాన్ గారి జాగీరులో చేరినది. ఈగ్రామములో తహశీలు కచ్చేరి, పోస్టాఫీసుకూడవున్నవి. సర్వోత్తమపుస్తక భాండాగారము నూచన లేననిదుద్దేశ్యము ఉన్నది. కాని సేపరులేగాని, లేక వి.పి. లేగాని వచ్చుటకు మహాకష్టము అని మాగ్రామస్థు లభిప్రాయపడిరి. ప్రభుత్వము వారు జోక్యముతీసికొని మా భూషానిలయము నిలుపుదురుగాక యని ప్రార్థన.

### చెఱువు బాగుచేయించుడు

కొండకూరుగ్రామము మధిరకుర ౫మైళ్ళదూరము లోకలదు. గ్రామమునానుకొని చెరువుకలను ౫౦౦ ఎకరాలు సేద్యమగును. దాదాపు ౩ సంవత్సరముల క్రితం చెఱువుకట్ట తెగిపోయి ప్రతిసంవత్సరము సగముపంటలేపండుచున్నవి. రైతులు ౧౦౦౦ రూపాయలు ఖర్చుపెట్టి ప్రతిసంవత్సరము కట్టికట్టుపోయించినప్పటికి వర్షాకాలములో, తెగి పంటలు చెడిపోవుచున్నవి. అధికారులకు తెలుపుకున్నప్పటికి ఏమియు జోక్యము కలిగించుకోబడలేదు. వెంటనే అధికారులు చెరువుమరమ్మతుచేయించ ప్రార్థన.

వట్టికొండ నాగేశ్వరరావు.

### జాగీరులో ప్రకటించిన ఆహారపదార్థాల ధరలు

దుకాణదారుల చిక్కు

తారానగరం, ౧౫-౪-౧౩౫౩ ఫ. తారానగరము గ్రామము సర్ కిషన్ ప్రసాదు బహదరుగారి జాగీరులోనిది. ధరలను గురించిన సర్కారుఆజ్ఞను మా జాగీరుతహసీలుదారుగారు నిన్నటిరోజు యీగ్రామమునకు పంపినారు. ధరలపట్టీలో, పచ్చజొన్నలు రూ ౧౧౪౪ దొడ్డుబియ్యం రు ౨౬-౨ యీప్రకారం అమ్మకంచేయవలసినదని తెలిపినారు. ఈధరలు మెదకు జిల్లాలోకూడలేవు మెదకజిల్లాలో పచ్చజొన్నలు రు ౧౯౪౨, బియ్యం రు ౨౨-౨౦ లెక్క నడుచున్నవి జొన్నలు యిక్కడదొరుకుటలేదు. మరియు పల్లెవారలు నిత్యమువచ్చితహతహపడుచున్నారు కక్కుర గ్రామమునుండి మాజాగీరువారు పోర్తిగా యిచ్చుటలేదు. మండలకు కావలసినది దొరకదు. శంకరుపల్లి అదిరి దుకాణమువారలు శరపుఖానులో పచ్చజొన్నలు ౧౨ అన్నారు

ఈగ్రామము హైద్రాబాదుకు ౧౪ మైళ్ళలోనిది మెదకు ౧౦౦మైళ్ళపైననేయుండును ఇక్కడి దుకాణదారులు బియ్యము జొన్నలు జోగిపేట, సదాశివపేటల నుంచి తెస్తారు అక్కడినుంచి, మెదకునుండి తెచ్చి యిక్కడరేట్లఅమ్మకము చేయవలెను. కృపయుక్తదయామయులగు జాగీరువారు యీగ్రామంధరలను రేటుపైనతగ్గునట్లుచేయగలరని దుకాణదారుల ప్రార్థన.

ఒక దుకాణదారుడు.



## సర్కారివారిగల్లా వసూలు

### భూమ్యాదాయశాఖ డైరెక్టర్ సి. జె. డబ్ల్యులిల్లీగారి రాక

(ఒ.వి.) మంథెన, ఇస్ఫందార్ ౧౫ — ఈ తాలూకాలోని మహాదేవపురం భాగము నకు ఎకరాఒక్కంటికి ౦౦సేర్లు వడ్లు మాఫీ అయినవి కాని మంథెనభాగమునకు మాఫీకాలేదు దాని వసూలుజరుగుచున్నవి. మంథెన్న శివార్ లోకూడా అదిపంట ఏమాత్రం ఉత్సాహకరంగా లేదు. అందుకై మాఫీలకు కోరుచున్నారు.

ఈ మూడురోజులక్రింద మాల్ డైరెక్టరు జెనరల్ సి.జె. డబ్ల్యులిల్లీగారు, అవ్వల్ తాలూకాదారుతో సహావచ్చి అనేకసమస్యలనువిచారించుచు, మరి ఇతర పరిస్థితులుగమనించిరి. తాలూకాదారుగారు, ఇక్కడ జొన్నలఅమ్మకమునకు మహాదేవపురం పాంతంనుంచి తెప్పించు ఏర్పాటు చేసినారని, ఇక్కడిప్రజల ఆహారమునకు ఇక్కడనే ఏర్పాటుకాగలదని ఇతరములపై ఆధారపడవసరంలేదని సుడివిరి దాని ప్రకారం తహసీల్దారుగారు మహాదేవపురంనుంచి (౫)పుట్లజొన్నలు తెచ్చి నమ్మకమైన ఆసామికి అప్పగించి పర్యవేక్షణను స్వాధీనంచేసిరి. ఆరమనుగూ. ౫౦౦సేర్లు ముఖ్యముగా, నీచజాతి కీపలలో అవసరమైన వారికి ఇచ్చుచున్నారు. అప్పుడే అవి కావచ్చినవి. గవర్నమెంటువారు ఇక్కడసేకరించి అమ్ముచున్నారు. ప్రస్తుతం బీదజనానికి సర్కారీ రేటుకు దొరకడం, లేదను బాధకప్పింది. ఆ అమ్మకములో బలహీనులకు దొరకడంలేదు. ఇంకను ఒక షాపు కావలెనన్నది.

గ్రామవాసులు ఈసంవత్సరపుహీనపు పంటవల్ల ఎకరావసూలు కమిషనుకూడా నగదుగా చెల్లించవలెనని సర్కారువారిని ప్రార్థించుచున్నారు. ఎన్నియో దరఖాస్తులు పెట్టిరి. ప్రస్తుతం (౫౦) సేర్లు ప్రతిఎకరంవసూలు చేయ ఒకసేట్ నరహరి నారాయణగార్లని నియమించిరి, వారు ప్రజలవద్దనుంచి పెద్దకాట్లను పెట్టి తూకీచేయుచున్నారని యు, అతోప్రులో౨ సేర్లు ౧౨టాకు ప్రతి (౫౦) సేర్లకన్నాకూడ తూకికలబాట్లుమంది తూకిచేసిరనియు ఈవిధంగ (౨౫) పుట్ల ఎక్కువావాపు తూకికచేసిరనియు ఆక్షేపణలురాగా ఈ మోసమును గూర్చి పెద్దార్లుగారు గమనించి పంచనామా చేసిరి ఇక్కడిప్రజలువచ్చి, తహసీల్దారుగారివద్ద ఇదంతయు దరఖాస్తుద్వారా మొరలిడి, వారికికడు హీనంగా (౫౦)సేర్లు ప్రతిఎకరమాఫీని వ్రాయగోరిరి. వారికిగ్యానసూనో, ప్రతిసె (౫౦)డబ్బాలువచ్చినవుదొరకిందా ఆకోయుడుద్యోగవర్గమే పందుకొనుట అన్యాయమనియు తమకుకొంతసైన ఇప్పించవలెనని వేడుకొనిరి.

### ని. రా. ఆం. మహాసభ— డోర్నకల్ గ్రామసంఘము

(ఒ.వి.) ౧౫-౧-౪౪ ఈదినం స్థానిక ప్రాథమిక సభ్యులందరుచు ప్రజాహితగ్రంథమండలి, భవనములో శ్రీ వ.రా శ్రీ నాగులపాటి రంగనాయకులగారి అధ్యక్షతన యీ క్రింది కార్యవర్గమును ఎన్నుకొనిరి.

అధ్యక్షుడు గండి అనంతరామయ్యగారు

ఉపాధ్యక్షుడు మోకాం వీరభద్రంగారు

కార్యదర్శి, కోశాధిపతి నాగులపాటిరంగనాయకులుగారు.

కార్యకారిణీసంఘ సభ్యులు — గండిపల్లిఖాద్దర్, యస్. రంగరావు. భూక్యామంగ్యా, మారబోయినవీరయ్య మహమ్మదుఖాసింసా॥ గార్లు ప్రతివారము కవి.ఓకేచేసి ప్రజలలో పనిచేయుటకు పైకార్యవర్గమువారు ఒప్పుకొన్నారు.

## సదాశివపేట

(స్వ.వి.) ౨౮-౧-౪౪

### వ్యాపారీలకు లెక్కలను తెలుపుటకు ఆజ్ఞలు

ఇక్కడివ్యాపారీలకు సర్కారువారు ఆరు సంవత్సరముల లెక్కలను ఒకవారములోపల యివ్వవలెనని వ్రాతమూలాన ఆడిగినందున వర్తకులందరును ఎట్లాయని చింతిల్లుచున్నారు గైరుజిల్లానుంచివచ్చిన వెన్న, గైరుజిల్లాకు పోయిన వెన్న తెల్పవలెనట—

### బందిపోటు

ఇక్కడికి పన్నెండుమైళ్ళదూరాన కర్చెర్ల అనే పల్లెలో నిన్నరాత్రి ఎనిమిదిగంటలకు ౧౦ మంది బందిపోటు మోటును తీసుకవచ్చి ధనికుడైన ఒకరి యింట్లోకివెళ్ళి, కత్తులు ఝళిపించి తుపాకులు కాల్చిచు సుమారుపదివేలు నగదుధనమును ఆడవాండ్లసొమ్ములను సుమారుమూడువేలుమువ్వ లాగుకొని, ఇంటియజమానిని, ఆయన కొమారుని శిరముపైనను భుజముపైనను రక్తముకారునట్లు కొట్టి ఆడవాండ్లను కొట్టివెళ్ళినారు వెంటనే తుపాకుల చప్పుడువిని చేరినగ్రామాలవాండ్లురాగానే గ్రామము వెలుపలనిల్పిన మోటరుకారులో వెళ్లిపోయిరట.

### ఎక్కడిదో శవము

ఇక్కడికి నాల్గుమైళ్ళదూరాన బీదరురోడులో ఒకశవము పడియుండెను. అదిరక్తసిక్తమైనబట్టలు దేహములోనిఒకకత్తి ఒక్కప్రక్కనపడివుండినట్లు తోచినది. ఇక్కడిఆసుపత్రికి తేబడినది—

## భువనగిరిమిత్రమండలివారి ప్రజాసేవ

(ఒ.వి.)

భువనగిరి, ౧౫-౪-౧౩౫౩ ఫ.

భువనగిరి మిత్రమండలియాజమాన్యమునకు బ్లాకుధరలకు ఆహారపదార్థములగు బియ్యము జొన్నలు, సజ్జలు, పంచదార, బెల్లము ప్రజలకు యేలాటికొరతలు లేకుండాపంపకము చేయుచున్నారు. మార్కెటుకు వచ్చుధాన్యమును మండలి నారేకోనుచు ప్రజలకఅందజేయుచున్నారు. మొహర్రం పండుగసమయమందు మిత్రమండలివారేమూడు బస్తాలపంచదార సంక్రాంతి పండుగకురెండు బస్తాలపంచదార పదిపల్లాల బెల్లము కంట్రోలు ధరకువిక్రయింపజేసిరి. బజారులో బియ్యముకాని సజ్జలు కానిజొన్నలుకాని బొత్తిగా దొరకుటలేవు మిత్రమండలివారు గ్రామాలనుండి ధాన్యముకాని కంట్రోలుధరకు ప్రజలకుఅందజేయవలయునని నిశ్చయించుకొన్నారు.

భువనగిరిగంజులో ఇటీవల రెండు పర్యాయములు రాత్రిపన్నెండు గంటలకుగుడిసెలు తగులబడగా మిత్రమండలి సభ్యులు వెళ్లితగుల బడుచున్నవాటినిఆర్పివేసిరి. సకాలమునవెళ్ళకున్న అచ్చటవున్నగుడిసెలన్నీ తగులబడియుండెడివి.

భువనగిరి పట్టణములో ఆహారపదార్థ చేయవలెయునని స్థానిక కార్యకర్తలు తలంచుచున్నారు.

జిల్లాసంఘ కార్యదర్శి యుగఆరుట్లరామచంద్రారెడ్డిగారు తెలుగు దారణవాయిదా భువనగిరిన్యాయస్థానములోను ౧౩-౪-౫౩ తేదీ యుండెను. కాని న్యాయాధి పతిలేకుండుటవల్ల ౮-౫-౫౩ తేదీ వాయిదావేయబడినది.

# పరిగణన నియమావళి

## ఉల్లంఘించినవారికి శిక్షలు

ము.ఘు.వ. నిజాం ప్రభుత్వముగారు "౧౯౪౩ వ పరిగణనయమావళి" అనుదానికి ౧౯౪౩ వ. ఇప్పుడు మంజూరీనిచ్చిన ఆమోదము తెలిపినారు. ఈనియమావళి జరీదాలో తెలిపిన తేదినుండి నిజాం రాష్ట్రమంతటను అమలుకువచ్చును.

ఈనియమావళిలో మొదటి నియమమునందు ఏయే విషయములలో పరిగణనము జరిపించుటకు పరిగణనశాఖ అధ్యక్షునికి (ప్రధానమంత్రిగారి శాఖనాజిం) అధికారముండునో తెలుపబడినది.

(౧) సరకుల ధరలు, జీవనము జరుపుకొనుటవ్యయము. (౨) జీవనముగడుపుకొను పరిస్థితులు, ఇందులో నివాసము, నీరు, పారిశుద్ధ్యము చేరును. (౩) నివాసములకిరాయలు (౪) కూలీలు మున్నగు సంపాదనములు (౫) ఋణము (౬) హాజరి, గైరుహాజరి. (౭) పనివేళలు (౮) ఎంతపని చేయుదురు. (౯) ఉద్యోగమున్నదా, నిరుద్యోగమా. (౧౦) కూలిపనివారలకు ప్రావిడెంటుఫండు మున్నగునవి. (౧౧) ఉద్యోగులకు ఏర్పాటుచేసినసౌకర్యములు, లాభములు, (౧౨) పారిశ్రామిక వివాదములు, కార్మికవివాదములు. (౧౩) కార్మిక సంఘములు (౧౪) బ్యాంకులు, ఆర్థిక, వాణిజ్య సంబంధములైన లెక్కలు. (౧౫) పరిశ్రమల ఉత్పత్తి, ఎగుమతి, దిగుమతి. (౧౬) వ్యవసాయము, వ్యవసాయపు పనిముట్లు, యంత్రములు, మేలురకపు విత్తనములు, ఎరువు. (౧౭) ఎవరికి గానీఉండేభూమి ఎన్ని ఎకరాలు, ఎంతపంట, ఎంత ధాన్యము అతనివద్దఉండును. (౧౮) పశువులు (౧౯) ఫ్యాక్టరీలు, దుకాణములు, బ్యాంకులు, మరేదేని వాణిజ్యసంస్థ (౨౦) ప్రధానమంత్రిగారి ఆజ్ఞపై పరిగణనశాఖ అధ్యక్షుడు ఏపరిశ్రమనుగురించి గాని వాణిజ్యమును గురించిగాని జరిపించతలచినవాటిని—వీటినిగురించి పరిగణనను జరుపవచ్చును.

రెండవనియమమునందు పరిగణనశాఖాధ్యక్షుడు పైన తెలిపిన ఏవిషయమునుగురించిగాని ఫలానా సంగతులను ఫలానాగడువులో నాకు ఫలానా విధముగ తెలుపవలెనని ఎవనికిగాని రిజిస్టరుటప్పా ద్వారా నోటీసుపంపుటకు అధికారముకలిగియున్నాడని తెలుపబడినది.

ఈ మూడవనియమము పరిగణనశాఖాధ్యక్షునికి గాని, వారిచేపరిగణనకై నియుక్తులైనవారికి గాని తమకవసరమైనపత్రములు ఎవరివద్దఉన్నను వాటిని పొందుటకు అధికారము కలిగియుందురు. అట్టిపత్రములు ఎక్కడఉండునని వారికినమ్మకముతోనున్న అక్కడికిఅల్లవారు న్యాయమైనవేళ గాని ప్రవేశించవచ్చును. మరియు ఈనియమావళిప్రకారము అవసరమైనసమాచారము తెలిసికొనుటకై వారలు ప్రశ్నలనుకూడ అడుగవచ్చును.

నాల్గవనియమము ఈవిధముగా పరిగణించినసంగతులను ప్రధానమంత్రిగారి ఆజ్ఞతో ప్రకటించవచ్చును. కాని అట్టిప్రకటనలను చేయునపుడు ఏవ్యక్తికిగాని సంబంధించినవిషయములు ఆవ్యక్తియొక్క అనుమతిలేకుండ ప్రకాశముకాకుండునట్లు జాగ్రత్తవహింతురు. ఈ నియమావళి కింద గాని, లేక అగఫియా శిక్షాస్మృతి క్రింద గాని న్యాయస్థానచర్యకొఱకైతప్ప మరిదేనికిగాని ఈ పరిగణనపరిలో చేరియుండిన వారెవరునుగాని ఏవ్యక్తికిగాని సంబంధించినదియుండిన పైనజెప్పినట్టిసమాచారమును తెలిసికొనవీల్లేదు.

ఐదవనియమము, కావలసిన సమాచారమును తెలుపకున్నను, కావలెననితప్పు సమాచారం తెలిపినను, పరిగణనశాఖాధ్యక్షులవారు గాని వారిచే నియుక్తులైనవారుగాని వేసిన ప్రశ్నలకు సమాధానములీయకున్నను, అవసరమైన పత్రములను పొందనీయకుండనిరోధించినను—అట్లుచేసిన వారలను అట్టిపెద్దనేరమునకైనను రూ ౫౦౦ల వరకు జుర్మానాను విధించవచ్చును. అదేనేరము నింకను చేయుచున్నచో సరియైనసమాచారము, లేదా జవాబులభించువరకు అట్టిదోషికి మొదటి శిక్షతర్వాతరోజునకు రూ ౨౦౦ల జుర్మానా లెక్కనవిధించవచ్చును.

ఆరవనియమము, ఈపరిగణనచేసెడి ఉద్యోగిగాని, ప్రమాణముచేసినఉద్యోగిగాని తనవిధిని నెరవేర్చుటకు, ఈనియమావళిక్రింద నేరములలో కోర్టులయందు చర్యగైకొనుట అనువాటికితప్ప మరిదేనికిగాని కావలెనని ఎవనియొక్క సమాచారమును గాని బయటపెట్టినచో—ఆఉద్యోగికి ౬నెలలవరకు దుదుగాని లేదా వేయిరూపాయీలవరకుజుర్మానాను గాని, లేదా రెండింటినిగాని విధించవచ్చును.

ఏడవనియమము, ఈనియమావళిక్రిందనో అసఫియా శిక్షాస్మృతి క్రిందనో గైకొనెడిచర్యకుతప్ప ఈ నియమావళియొక్క అవసరమునకై ఇచ్చెడి సమాచారమును దేనినిగాని ఏదిగానీ, ఫౌజ్దారీ న్యాయస్థానాలలో గాని, మాల్ వ్యవహారములలో గాని సాక్ష్యముగా తీసికొనరాదు.

ఎనిమిదవనియమము ఈ నియమావళిక్రిందగైకొనదలచిన న్యాయస్థానచర్యజరుపుటకు ప్రధానమంత్రిగారి అనుమతిఉండవలెను. ఈ నియమావళిక్రింద శిక్షింపదగినేరమును మొదటితరగతి మేజిస్ట్రేటే విచారణచేయుటకు అధికారి.

తొమ్మిదవనియమములో ఉపనియమములనుచేయుటకు భూమ్యాదాయశాఖవారిని అధికారమీయబడినది.

---

# ని. రా. ఆంధ్ర మహాసభ కార్యకారిణీ సభ సమావేశము

హైదరాబాదు (దక్కను) ౧౫ఇస్పందారు తేది(౧౫) ఇస్పందారు ౧౩౫౩ ఫ ఉదయం ౯గంటలకు శ్రీయుత కొండా వెంకటరంగారెడ్డి గారిఅధ్యక్షతన నిజాంరాష్ట్రాంధ్రమహాసభ యొక్క కార్యకారిణీసభ సమావేశము జరిగెను దానిలో ఈక్రిందితీర్మానములు అంగీకరింపబడెను

సమిష్టి సమన్వయసభ నిర్మాణమునుగురించి మహారాష్ట్రమహాసభ కార్యకారిణీ సభవారిచే అంగీకరింపబడిన నియమములు చర్చింపబడి కొన్ని సవరణలతో అంగీకరింపబడెను. తిరిగి మధ్యాహ్నము ౨గంటలకు జరుగు మూడుమహాసభల సమిష్టి సమావేశములో ప్రవేశపెట్టుటకు అంగీకరింపబడెను.

ఆదిలాబాదుజిల్లా కమిటీ నిర్మాణముకొరకు తిరిగి స్థానికకమిటీల సభ్యులను సమావేశము చేయించడము చాలాకష్టసాధ్యము కనుక ప్రాతినిధ్యములేని తాలూకాలనుండి సభ్యుల పట్టికను తెప్పించుకొని జిల్లాకమిటీ నిర్మాణము చేయుటకు స్థాయిసభాధ్యక్షులవారికి అధికారమిచ్చుటకు తీర్మానించుచున్నారు.

ఆదిలాబాదు జిల్లాకమిటీ ఉపనియమావళినితర జిల్లాకమిటీల ఉపనియమావళి అనుసారము సరిచూచి పంపించుటకు కార్యదర్శిగారికి అనుమతి ఇవ్వబడినది

శ్రీయుత సుబ్బారావుగారి అపీలుసందర్భమున శ్రీ అధ్యక్షులవారు తేది౯—౨—౫౩న చేసినతీర్మానముపై శ్రీయుత సుబ్బారావుగారు తే౬—౪—౫౩ నాడుపంపిన దరఖాస్తును కార్యకారిణీసభవారు చర్చించడము అవసరములేదని తీర్మానించుచు శ్రీ అధ్యక్షుల దీని తిరిగి ఆలోచించుటకై కోరనైనది.

౪. ఎన్నికలసందర్భమున ఇంతవరకు తేదీలు పొడగించుచు, ఆఫీసునుండి ౨౭—౩—౫౩తేదిన జారీ చేయబడిన సర్క్యులరును ఈకార్యకారిణీసభవారు ధృవపరచుచున్నారు

ఆహారసందర్భమున ఇటీవలఏర్పడిన వివిధజిల్లాలలోని వివిధపరిస్థితులను ఆలోచించబడెను. ధాన్య గ్రహణములోను, లెవీపద్ధతిని పొందుటలోను, గ్రామాలలో కలుగుచున్న ఇబ్బందులపై ఆలోచించి విపులముగా నివేదించుటకు సిద్ధపరచుటకు శ్రీ. మందుముల నరసింగరావు, శ్రీ మందుముల రామచంద్రరావు, రావి నారాయణరెడ్డి గార్లతో కూడిన ఉపసంఘము నిర్ణయింపబడెను ఉపసంఘముచే సిద్ధపరచబడువిజ్ఞప్తిని ప్రభుత్వమువారికి పంపి తగువిధముగా వ్యవహారము నడిపించుటకు శ్రీ. అధ్యక్షులవారిని కోరనైనది.

---

# భారతదేశమందంతటను అరెస్టులు మున్నగు కఠినచర్యలు

## స్వాతంత్ర్యదినోత్సవ ఫలితములు

జనవరి ౨౬వ తేదిన భారతదేశమందంతటను స్వాతంత్ర్య దినోత్సవము జరుపుటకు ప్రయత్నములు జరిగినవి. ప్రతిరాష్ట్రములోను ప్రభుత్వాధికారులు ఆసందర్భమున ఊరేగింపులనుగాని, సభలనుగాని, ఉపన్యాసములు, జరుపుటకు వీలు కాకుండ ముందుగానే ఆజ్ఞలను, కట్టుబాటులను చేసిరి. ఈఉత్సవము సందర్భమున పత్రికలు ప్రత్యేక సంచికలను ప్రకటించకుండా నిషేధాజ్ఞలు కూడా చేయబడినవి.

ఈఉత్సవ సందర్భమున బొంబాయిలో ఒంటిభిరోగమందు హైకోర్టువారితీర్పు గమనించదగి యున్నది. జాల్నాపూర్‌లో హిందీ కమ్యూనిస్టుపార్టీ అనుదాని యొక్క కార్యదర్శియగు పరాంకవ నారాయణ భాతేరావుగారు జనవరి ౨౬వ తేదిన స్వాతంత్ర్య దినోత్సవమును జరుపుటకై ప్రజలను కోరుకరపత్రములను ప్రకటించియుండిరి. అందుకై వారిని అరెస్టుజేసి విచారణజరిపించిరి. జాల్నాపూర్ మేజిస్ట్రేటు నిందితునివదలిపెట్టుట కాజ్ఞ జేసెను. దానిపై బొంబాయి హైకోర్టులో కురాఫా జేయగా న్యాయమూర్తు లైనవాడియా, సెన్ గారలు జనవరి ౨౫వ తేదిన తీర్పుచెప్పిరి. కరపత్రములలో ప్రభుత్వమును నిందించు మాటలున్నను, దౌర్జన్యమునుపురికొల్పు ఫలితముగలిగినట్టి మాటలేవియు లేవనియు, ప్రభుత్వము పెట్టినచట్టము ప్రాసినంతమాత్రమున రాజద్రోహముకానేరదనియు చెప్పుచు మరాఫాను త్రోసివేసిరి.

ఎంతోకాలమునుండి మాట్లాడకుండా యుండిన శ్రీమతిసరోజిని నాయుడుగారు స్వాతంత్ర్య దినోత్సవ సందర్భమున ఒసగినట్టి సందేశములో కాంగ్రెసు లోకొందరు ఇప్పటికి కాంగ్రెసు విధానమును మార్చివేయవలెనని కుతూహలపడుచుండ వచ్చు ననియు మరికొందరు సమాధానపద్ధతికై కృషి చేయ దలచియుండ వచ్చుననియు, అట్టిరెండు రకాలవారలను కాంగ్రెసు నుండివిడిపోయి తమ కిష్టమైనట్లు జేయవచ్చుననియు, తక్కినకాంగ్రెసు వారలందరు సమాధాన పడుటగాని, లొంగుటగాని, కాంగ్రెసు యొక్క మార్గముగాదని తెలిసికొని, కాంగ్రెసు విధానమునకు విధేయులైయుండవలెననియు తెలిపిరి. తర్వాత జనవరి ౨౫వ తేదిన క్రొత్తఢిల్లిలో పత్రికాప్రతినిధులతో మాట్లాడుటలో శ్రీసరోజినీదేవిగారు భారతదేశమందు జరిగినఅల్లరులు కాంగ్రెసు కార్యక్రమము ప్రకారము జరిగినవను మాటను కాంగ్రెసు వారును గాంధిమహాత్ముడును సహా నీయులకు అనుకూలురుఅనుమాటను అసత్యమునని ఖండించెను. దీనికిదర్శనముగ ఆమెంగూర్ ఆమేనెల ఉదవ విహారీకారాగారమునుండి గాంధిమహాత్మునికి వ్రాసినలేఖకు గాంధిగారిచ్చిన సమాధానమును ఉదహరించెను. శత్రువుదండెత్తివచ్చినపుడు జనులు వారలతో అభ్యపారముగాని, సహకారముగాని చేయనేరాదని గాంధిగారు వ్రాసియుండిరట. ఆ ఉత్తర ప్రత్యుత్తరములనన్నిటిన్యూపత్రికలో ముద్రింపజేసె దనని ఆమె చెప్పెను. ఒక్కజపానువారికే గాక ఈదేశముపైకిదండెత్తివచ్చు ప్రతిశత్రువునకు కాంగ్రెసువారు వ్యతిరేకంలేనని సరోజినిగారు చెప్పిరి.

ఢిల్లినుండి శ్రీమతిసరోజినిగారు లాహోరునకు అక్కడజబ్బులో నున్నతనసోదరిని చూచుటకై పోయెను. ఆమె జనవరి ౨౭వ తేదిన అదిదిగగానే రైలుస్టేషనువద్ద ఆమెకు ఒకనోటీసు అందజేయబడెను, ఆమెబహిరంగసభలో ఉపన్యసించరాదనియు, ఏ ఊరేగింపులోను చేరరాదనియు, ముందుగా జిల్లామేజిస్ట్రేటు అనుమతిలేకుండ ఆయిదు గురికంటె ఎక్కువమందిగల సభలో మాట్లాడరాదనియు, పత్రికలకు ఏమియు తెలుపరాదనియు ఆ నోటీసులో ఆజ్ఞబడెను. సరోజినిగారు ముందుగానే తనసోదరికితనకొఱకై ఎట్టిబహిరంగసభను గాని ఏర్పాటుచేయవలదనియు, తనశరీరము స్వస్థముగాలేదనియు వ్రాసియుండిరి. దీనిబట్టితనవిషయములో ఆఆజ్ఞ ఉండియుండవలెనని సరోజినీదేవి ఆ నోటీసు తెచ్చి యిచ్చినవారికి తెలిపెను.

### పత్రికలకు సంకటములు

అహమ్మదాబాదునగరంలో 'గుజరాత్ సమాచార్' మొదలైన నాలుగుపత్రికలకు స్వాతంత్ర్య దినోత్సవసందర్భమున ప్రత్యేకసంచికలను ప్రకటించరాదను ఆజ్ఞ చేయబడినవి.

నాగపూరులో 'సావధాన్' అను హిందీవారపత్రిక కార్యాలయమును పోలీసులు సోదాచేసి ఆ పత్రికయొక్క కొన్ని ప్రతులు తీసికొనిపోయిరి.

జనవరి ౨౬వ తేదిన అహమ్మదాబాదులో 'సందేశ్,' 'సమాచార్' అను పత్రికసంచికలు ప్రకటితములు కాలేదు.

ఆదేనగరములో మాణిక్యచౌకులో మసాల్ కట్టి బట్టలదుకాణముపై ౨౫మందిబాలురు రాస్తుమ్యాగా పోలీసులువచ్చి వారలను తరిమివేసిరి.

లాహోరు హిందువులబట్టలు, కళాశాలలు మూయబడియుండెను.

కలకత్తానగరమందు కొంతవరకు హర్తాలుజరిగెను. అధికారుల అనుమతిలేకుండ జరిగినఒక ఊరేగింపును వెలింగ్టన్ స్క్వేయరునుండి బయటికివచ్చునపుడు పోలీసులు చెదరగొట్టబడెను.

అనేకపట్టణములలో కాంగ్రెసుపతాక వందనములు జరిగినవి అరెస్టులు దేశమందు అనేకరాష్ట్రములలో జరిగినవి సరిహద్దురాష్ట్రములో మాత్రము జరిగినట్లువార్తలు తెలియలేదు.

---

### శ్రీ శౌకత్ మాల్ యార్ జంగ్ బహదర్ గారు

నవాబ్ కమాల్ యార్ జంగ్ బహదర్ గారు జనవరి ౨౫వ తేదిన కీర్తిశేషులైరి. వారు అఖిలభారత ముసల్మానువిద్యామహాసభకు అధ్యక్షులుగనుండిరి. ఇంకను అనేకములైనసంస్థలలో సంబంధముగలిగియుండిరి.

---

# భారతదేశానికి ఒక కేంద్ర ఉర్దూ విద్యాపీఠము

### ఉర్దూమహాసభవారి కోరిక

నాగపూరులో ఇటీవల ఉర్దూమహాసభ ఒకటి జరిగినది. దానికి హైదరాబాదుసంస్థాన ప్రభుత్వమందు పూర్వము ఒకమంత్రిగనుండిన నవాబ్ హబీబుర్ రహిమాన్ ఖాన్ శిర్వానిగారు అధ్యక్షతవహించిరి. ఆసభలో ఉస్మానియా విద్యాపీఠమునకు చెందిన డాక్టర్ రజియుద్దీన్ సిద్దీఖ్ గారు ప్రతిపాదించగా ఆమోదించబడిన ఒకతీర్మానములో బ్రిటిషిండియాయందు తగిన కేంద్రస్థానమునందు ఉన్నతవిద్యను బోధించుటకై పరిపూర్ణమైన శాసనాధికారముగల ఒక విద్యాపీఠమును ఏర్పాటుచేయవలెనని కోరబడినది ఈ విషయమై 'అంజూమన్ తరఖీఉర్దూ' అనుసంఘమువారు శ్రద్ధవహించి ఇట్టి విద్యాపీఠమును స్థాపించుట ఎంతవరకు సాధ్యముగునో చూడవలెననికూడ తీర్మానమందున్నది.

సభవారామోదించిన మరొక తీర్మానములో టపాఉద్యోగులకును, రైలుబండ్లలో టపాను గొనిపోవుఉద్యోగులకును ఉర్దూభాషా పరిచయము విధిగావుండవలెనని చూడవలెనని ఇండియా ప్రభుత్వమువారు కోరబడినారు

---

# సబ్ రిజిష్ట్రారు చర్యపై పెద్ద అధికారులకు మొఱ

(ఒక విలేఖరి)

జీవరక్షా ప్రచారకులు శ్రీ పాతికొండ్ల వెంకట సుబ్రహ్మణ్య చౌదరి (వైరా) గారు వరంగల్లుజిల్లా రిజిష్ట్రారుగారికి, హైదరాబాదు (దక్కన్) నగరమందలి రిజిస్ట్రేషన్ శాఖయొక్క ఇనస్పెక్టర్ జనరల్ గారికిని పంపుకొనిన ఒక మొఱలో ఇట్లు తెలుపుకొనినట్లు తెలియుచున్నది.—

నేను మధిరతాలూకా పరాజె సోమవరం భూమిని శాఖమూరి సీతాపతిగారివద్ద కొంటిని 17-4 53—నమధిర సబురిజిష్ట్రారు అఫీసుకు సుమారు 1గంటకువెళ్లి దస్తావేజు వ్రాయించి ౧½గంటకు దాఖలు చేసితిని నేను గుమాస్తాను డబ్బుకొరకు వెళ్లినది సమయము మించిపోయినది గాన వీలులేదని రిజిష్ట్రారువారు చెప్పినారు మాపీజు మనప్పుడు సమ్మతించిరి అయినచో దూరము నుంచి వచ్చితిని స్వీకరించుమని చెప్పితిని. ౧౮ రూప్యములు కమీషన్ యిచ్చినచో స్వీకరించెద ననియు బాజాపి యిదొకసేవయిచ్చెదనని చెప్పిరి, ప్రతిరోజు సాయంత్రము ౮గంటలవరకు రిజిష్ట్రీలు జరుగుతూనేవుంటున్నవి దీనికి విరుద్ధముగా సదరు కమీషను తీసుకొని రసీదుయిచ్చి, రిజిష్టరీ చేసినారు ఈకార్యము ఆఫీసులోనే జరుగుట వింతగానున్నది ఏలనన అఫీసు యొక్క యితర సమయములందు, సెలవు దినములందు అవసరముగుచోట కమీషను పుచ్చుకొని చేయుట సహజము కానిదృష్టవశాన ఆఫీసునడుచుచున్న సమయము నందుగూడ పైపని జరిగినదిగాన ప్రభుత్వమువారు యిట్టిఅటంకములను తొలగించి నేను యిచ్చుకొన్న కమీషను ౧౮ రూప్యములు తిరిగియిప్పించుటకు విన్నపము చేయుచున్నాను.

---

# స్టాండర్డుబట్టపై ఆకర్షణ లేదు

జనవరి ౨౦వ తేదిన బొంబాయినగరంలో మాతుంగాలో కాంనారాయణ్ రూయియాకళాశాలలో జట్టలకమిషనరుఅగు దయం. డి. వెలడీగారు ఉపన్యసించుచు బట్టలకంట్రోలు ఆజ్ఞలు ఇప్పటికిధరలు ఆపేక్షించిన తగ్గలేదనియు, స్టాండర్డ్ బట్టరంగు లు లేనందువల్లను, "నాణ్యము గా" ఉత్పత్తి చేయబడనందువల్లను మొత్తముమీద జనులకిష్టముగుట లేదనియు ఒప్పుకొనిరి.

---

### సింధుజమీందారుని దోచిరి

సింధురాష్ట్రమందు లార్కానాకు ఆయిదు మైళ్ళదూరమందు వాడోవాహన్ గ్రామములోకి ౧౦మంది బందిపోటుదొంగలు, రివాల్వరులతోను, తుపాకులతోను పోయి మూలాబక్షుఅను జమీందారునియింటిలోనుండి ఒక తుపాకిని, సొమ్ములు నగదుకలిసి రూ ౩౦౦౦ లుదోచుకొనిపోయిరి. పోలీసులు ఆదొంగల వెంట పోయినారు,

---

# అరికాజోక్యమును రష్యానిరాకరించినది

రష్యాపోలాండులకు పోలాండుదేశపు తూర్పు సరిహద్దునుగురించి వచ్చినవివాదము విషయమున అమెరికాసంయుక్తరాజ్యముల ప్రభుత్వమువారు తాముమధ్యవర్తిత్వము వహించిపరిష్కార మొనర్ప తోడ్పడుదుమనియుండిరి గదా! దానికి రష్యాప్రభుత్వము వారు దుసమాధానమిచ్చెను. రష్యాపోలాండుల సంబంధములు అమెరికాసంయుక్త రాజ్యములవారు జోక్యము కలిగించు కొనవలసిన స్థితికిచేరను పరిపాకము చెందలేదనినారు.

---

### జిల్లాబోర్డుల ఎన్నికలలో కాంగ్రెసు విజయము

---

పంచమహాల్ జిల్లాబోర్డులో ముసల్మానులకై ప్రత్యేకించబడని ౨౫స్థానాలకు ౨౧స్థానాలను కాయిరాజిల్లాబోర్డులో ఇట్టిఇరువదిస్థానాలలో ౧౮ స్థానాలను, అహమ్మదాబాదుజిల్లాబోర్డులో ౨౨ స్థానాలలో ౨౧ స్థానాలను కాంగ్రెసువారికి పోటీలేకుండ లభించినవి.

---

### టపాసంచుల దోపిడి

కొల్హాపూరునుండి తరపుపోవుదారి సమీపమున టోప్‌వద్ద జనవరి౨౫వ తేదిరాత్రం ఆయుధపాణులు ఒకమోటారు ఎ క్కివచ్చి తుపాకులతో పాదుచేసి బండి కింది భాగమందున్న పోలీసువానిరైఫిలును, తోటాలనులాగుకొని, బండిలోనిటపాసంచులను పట్టుకొనిపోయిరి. డ్రైవరును పోలీసువానిని గాయపఱచిరి

---

చందా వివరాలు
సంవత్సరమునకు చందా రూపాయలు
ఆరునెలలకు " ౩-౦-౦
బ్రిటిషిండియాలో సంవత్సరానికి
విడి ప్రతిక ౦-౧-౨
పాత ప్రతిక వెల ప్రత్యేకము

# గోలకొండపత్రిక
# Golkonda Patrika

The only Popular Paper that reaches the masses in the Dominions
BEST MEDIUM — FOR — ADVERTISEMENT

Vol. 18 — No 73
Published on every Monday and Thursday · Hyderabad · Dn ·
31 — 1 — 1944


## ధాన్యముల లైసెన్సుల కింకనుగడువు

ని. రా. ఆం. మ. కార్యదర్శిగారి ప్రకటన

ధాన్యముల గురించి లైసెన్సులు పొందుటకు (3) నవెంబరు. తేదిన ప్రభుత్వమువారు "హాంకుంఠిగాని అన్నాసుఖుర్దనీ" యను పేరటని యవిమాలు జారీచేసినారు. అనియుపమాల ప్రకారము లైసెన్సులు తీసికొనుటకు కాలనిర్ణయము చేయబడలేదు. తరువాత రసదుగారుకేను చిత్రస్థానములో బహుమందికిని వరకు లైసెన్సులు తీసికొనవలెనని తెలిపినారు. కానీ మనము తేలలో [illegible] నుండి [illegible] వరకు ... లైసెన్సులకు దరఖాస్తులు ఇచ్చిన ... కారణముపైన నిరాకరింపబడినట్లుగ తెలియవచ్చినది. ఇప్పుడు ... లైసెన్సు ఇచ్చుటలో నిరాకరించక వరాసరిగా లైసెన్సులు ఇవ్వవలెనని తాలూకాదారకు ప్రభుత్వమువారు ఉత్తరువులు జారీచేసినట్లు తెలిసినది. ... తమకు కావలసిన లైసెన్సులు తహసీలు కచేరీలనుండి తీసికొనవలెనని తెలియపరచుచున్నాము.

మం. రామచంద్రరావు
కార్యదర్శి

### ఒకభాషాసేవకుని ఆస్తమయము

మా పాల్వంచ సంస్థానములోని సుండవల్లి గ్రామవాస్తవ్యులును, తెలుగు ప్రముఖులును నగు శ్రీయుత పానుగంటి ... రావు గారు ... కీర్తి శేషులైరని ... తెలియుటకు చింతించుచున్నాము.

కో. వెం. రా. ల. నా. శర్మ

### ఇండ్ల ఆవరణలో ద్రాక్షతీగలను పెంచుట

హైదరాబాదు (దక్కన్) ప్రచురణశాఖను ... హైదరాబాదునగరములో అనుభవమువల్ల ... ద్రాక్షతోటలు ... హైదరాబాదు నగరములో ... కావలసిన సహాయమును ఆమీయుఖుర్యు గారు చేయుదురు.

...

### దర్బారులో భారతీయోద్యోగులు ఉన్నచోట హీన పరిస్థితి

దక్షిణాఫ్రికా ... భారతీయోద్యోగులు ... దక్షిణ ఆఫ్రికా ... వారు ... పొందుచున్నారు

## అదనపులాభములపన్ను

మ. ఘ. ప. నిజాం ప్రభుత్వమువారి ౧౩౫౨ ఫ సంవత్సరపు అదనపులాభముల పన్ను అర్జీలను దరఖాస్తు చేయవలసిన విద్యాలయాలలో తెలిపినరీతిని ఈ క్రిందివ్యాపారములకు వర్తించునని ప్రభుత్వమువారు ప్రకటించినారు —
౧) ప్రత్తి, నూలు వడకట, ౨) ప్రత్తి, పట్టు, మరియు ఉన్నినేత ౩) చక్కెర జేయుట, ౪) అగ్గిపెట్టెలనిర్మాణ కార్యాలు, ౫) కిండి పదార్థముల కార్ఖానాలు ౬) కాగితపు యంత్రశాలలు ౭) సిమెంటు ౮) ఇనుము, ఉక్కు కార్ఖానాలు ౯) ఎలెక్ట్రిక్ ... ౧౦) ఇంటర్నల్ కంబస్చన్ ... ౧౧) సినిమాఫోటోగ్రాఫు ఫిలిములను తయారుచేయుట చూపించుట — వీటికి సంబంధించిన యంత్రములు ౧౨) గనులు, రాళ్ళగనులు ౧౩) సిమెంటు ... ౧౪) ఔషధములను రసాయన పదార్థములను జేయు పని

### వైదిక ప్రచారము

౨౧-౧-౪౪ తేదిన ... పద్మశాలి పౌరోహితసభ్యుల సాధారణసభ ... జరిగెను ముఖ్యముగా పౌరోహిత శిక్షణను ... వీ. వి. స్వామి (ఆర్యప్రచారకుడు ఆర్యప్రతినిధి సభ, హైదరాబాదు) గారు పద్మశాలీయులలో వైదిక సంస్కారములు ... జరుగవలయునని ... వైదిక సంస్కారములను, ... వెలుగు వేదమతప్రచారము ... శ్రీ ... గారు ... పద్మశాలీయుల ... గోలకొండ పత్రికాసంపాదకు ...

౧౩ మందికాంగ్రెసు కౌన్సిలర్ల చర్య

బీహారు రాష్ట్రమును ... అసెంబ్లీలో కాంగ్రెసు పార్టీ ... ఆధికారమును ... కాంగ్రెసు ... మంత్రివర్గముతో సహకారమొనర్చుటకు ... నిర్ణయించినారు

## ఖమ్మం

(స్వవిలే) ౨౫-౧-౪౪
లోకల్ ఫండు వారి మలేరియా రిలీఫ్

ఖమ్మంమెట్టు నిజాంపేట హరిజనవాడలో మలేరియా విపరీతముగా నుండుటచే హరిజనులు ఒకదరఖాస్తు లోకల్ ఫండు వారికి క్వినైన్ సహాయముకొరకై పెట్టుకొనియుండిరి. కమిటీవారు ఉదారస్వభావముతో అదరఖాస్తును విచారించి రెండువందల రూపాయల సహాయమును మంజూరు చేయించిరి.

### శ్రీ త్యాగరాజు ఆరాధన

ఈ ప్రముఖ ... జనవరి ౨౩ ఆదివారం ... నుండి కళారాధకమండలి వారి యాజమాన్యమున శ్రీ నరసింహంగారి వైశ్యవసతి గృహమున త్యాగరాజు ఆరాధన జరుపబడినది. గాయకులు, ... కార్యక్రమము ఆయాసదినములు పాడించబడినది. శ్రీయుతులు నాగరాజుగారు, శంకరశాస్త్రిగారు సుశర్ల వారు శ్రీమతి గోటేటి దుర్గాంబగారు, యామర్తి వరలక్ష్మమ్మగార్లు తమ గానకళానైపుణ్యమును ప్రదర్శించి ప్రేక్షకులను ఆనందాబ్ధి నోలలాడించినారు. ఖమ్మంమెట్టులో శ్రీత్యాగరాజు ఆరాధన ... పౌరులు ఉత్సాహంతో పాల్గొంటున్నారు. మండలి కార్యకర్తలు శ్రీయుత ... నీలకంఠరావుగారు, యామర్తి సి. రామాచార్యులుగారు చాలా శ్రమగొని దీనిని కొనసాగించుచున్నారు.




Printed and Published by ... at the Golconda Power Press Hyderabad-Dn Editor S Pratap Reddy, B. A. B. L.